సామర్లకోటలో నేడు మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట టిటిడిసిలో శనివారం జాబ్ మేళా నిర్వహించనున్నట్టు డిఆర్‌డిఎ ఇన్‌ఛార్జి పీడీ కె.శ్రీరమణి తెలిపారు. ఈ జాబ్ మేళాలో అనకాపల్లి జిల్లాలోని అపిటోరియా ఫార్మా సంస్థలో ప్రొడక్షన్ అసిస్టెంట్లు (100), చిత్తూరు జిల్లా శ్రీసిటీలోని ఎన్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఇండియా లిమిటెడ్ అసోసియేట్లు (40), పెద్దాపురంలోని బ్లూ ఓషియన్ బయోటెక్‌లో (25) ఉద్యోగాలకు నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పదో తరగతి నుంచి ఇంటర్, ఐటిఐ మెకానికల్, ఇసిఇ డిప్లమో చదివిన విద్యార్థులు ఈ ఉద్యోగాలకు అర్హులన్నారు. ఆసక్తిగల యువత వారి సర్టిఫికెట్‌లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ ఫొటోలతో శనివారం టిటిడిసి శిక్షణా కేంద్రం వద్దకు ఉదయం 9 గంటలకల్లా హాజరవ్వాలని పీడీ తెలిపారు.

ప్రమాదకరంగా బడి ఆటో

- పరిమితికి మించి విద్యార్థుల తరలింపు
- పాఠశాలల యాజమాన్యాల నిర్లక్ష్యం
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

విద్యార్థులను బడికి చేర్చే ఆటోల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆటో డ్రైవర్ల ఆత్యాస తల్లిదండ్రులను ఆందోళనకు గురి చేస్తోంది. ప్రధాన పట్టణాల్లో ఉదయం 9 గంటల లోపు సాయంత్రం 4 గంటల తర్వాత నగర వీధుల్లో కిక్కిరిసిన బడి ఆటోలు దర్శనమిస్తున్నాయి. ఒకొక్క ఆటోలో కనీసం 10 నుంచి 14 మంది విద్యార్థులను ఎక్కిస్తున్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ప్రమాదం గురించి తెలిసిందే. మధ్యతరగతి, సాధారణ ప్రజలు తమ చిన్నారులను బడికి తీసుకుని వెళ్లే సమయం లేక ఆటోలు లేదా స్కూలు బస్సుల ద్వారా తమ చిన్నారులను స్కూళ్లకు పంపించడం పరిపాటి. యాజమాన్యాలు, రవాణా శాఖ అధికారుల పర్యవేక్షణ ఉండటంతో స్కూలు బస్సులను ప్రతి ఏటా వాహనాల తనిఖీలు, ఎన్ఒసి సర్టిఫికెట్లు జారీ చేసిన అనంతరమే విద్యార్థుల ప్రయాణాలకు వినియోగిస్తున్నారు. స్కూలుకు చేర్చే ప్రైవేట్ వాహనాలపై ఆ తరహా పర్యవేక్షణ లేకపోవటం కలవరానికి గురిచేస్తోంది. అతి వేగం, ఎంత మంది పిల్లలను ఎక్కిస్తే అంత ఆదాయం అనే ఆలోచనలోనే డ్రైవర్లు ఉంటున్నారు. ఇదే ప్రమాదాలకు ముఖ్యకారణంగా మారుతోంది. స్కూలు పిల్లలను బడికి చేర్చేందుక ఆటోలకు రవాణా శాఖ నుంచి ప్రత్యేకమైన అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదు. దీంతో ఆటో డ్రైవర్లు యదేచ్ఛగా ప్రవర్తిస్తున్నారు. చిన్నారుల భద్రతను గాలికొదిలేస్తున్నారు.

ఇరుకు రహదారుల్లోనూ అతివేగం

ఎక్కువ శాతం ఆటోలు ప్రధాన రహదారుల నుంచి కాక సందుల్లో, చిన్నచిన్న రోడ్ల వెంట పిల్లలను తీసుకెళ్తుండడంతో వీటిపై నియంత్రణ అధికారులకు పెద్ద తలనొప్పిగా మారింది. ఈ పరిస్థితుల్లో ఆటోలపై తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యాలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులను కుక్కి అతివేగంగా డ్రైవర్లు ఆటోలను తోలుతున్నారు. ఒకవైపు పాఠశాల సమయం ముగుస్తుందని గేటు వేస్తారని ముందు వెనక చూసుకోకుండా దూసుకు వస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. అధికారుల నియంత్రణ లేకపోవడం, తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాల నిర్లక్ష్యంతో పాఠశాలల ఆటోలు ప్రమాదకరంగా మారుతున్నాయి. ప్రైవేట్ బస్సులకు ఫీజులు చెల్లించే స్థోమత లేని కారణంగా తప్పని పరిస్థితుల్లో తమ పిల్లలను ఆటోలో పంపించాల్సి వస్తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు. పల్లెల నుంచి ఆర్‌టిసి బస్సులు లేకపోవడంతో తల్లిదండ్రులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. అధిక మొత్తంలో ఆటో డ్రైవర్లకు వెచ్చిస్తున్నారు.

నిబంధనలు ఇలా..

అప్పీ ఆటోలు, టాటా మ్యాజిక్ వంటి వాహనాలను పాఠశాల విద్యార్థులను తరలించేందుకు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులను తరలించే వాహనాలకు సంబంధించి ఎప్పటి నుంచో ఉన్న నిబంధనలను ఆటో డ్రైవర్‌లు పాటించడం లేదు. సాధారణ ఆటోలలో విద్యార్థులను ఆరుగురికి మించి ఎక్కించకూడదు. టాటా మ్యాజిక్‌లో 10 మందికి మించకూడదు. డ్రైవర్ల పక్కన ఎట్టి పరిస్థితుల్లో కూర్చోపెట్టకూడదు. స్కూల్ ఆటోలకు సైడు రాడ్లు తప్పక అమర్చాలి. ప్రతి స్కూల్ ఆటోలో ప్రథమ చికిత్స కిట్‌లు తప్పనిసరిగా ఉండాలి. ఆటోలకు సంబంధించిన వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు ఎఫ్‌సి సర్టిఫికెట్, బీమా, పొల్యూషన్ తదితరాలు అందుబాటులో ఉంచుకోవాలి. డ్రైవర్ యూనిఫారం తప్పనిసరిగా ధరించాలి. ఈ నిబంధనలు పాటించకుండా పోలీసు, రవాణాశాఖ దాడుల్లో పట్టుబడితే జరిమానాలు భారీగా ఉంటాయని అధికారులు తెలుపుతున్నారు. పిల్లల ప్రాణాలతో చెలగాటమాడి ఓవర్ లోడింగ్‌కు పాల్పడితే భారీ జరిమానాలు ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు.

తల్లిదండ్రులు తస్మాత్ జాగ్రత్త

ఆటోలలో డ్రైవర్ సీటుకు అటు, ఇటు, లోపల కాస్తా కూడా ఖాళీ లేకుండా విద్యార్థులను ఎక్కించుకుంటున్నారు. అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నప్పటికీ ఆటోలలో విద్యార్థుల రాకపోకలు మాత్రం ఆగడం లేదు. ఏదైన ప్రమాదం జరిగిన తర్వాత బాధ పడేకంటే తల్లిదండ్రులు ముందే మేల్కొనాలి. బడి పిల్లలను ఆటోలలో స్కూళ్లకు పంపే తల్లిదండ్రులు ఆటోలలో అసలు ఎంత మంది వెళ్తున్నారు. ఆటో డ్రైవర్ ఎన్ని ట్రిప్పులు వేస్తున్నారు అనే విషయం ముందుగానే తెలుసుకోవాలి. ఆటో డ్రైవర్ పూర్తి వివరాలు ప్రతి తల్లిదండ్రుల వద్దా ఉండాలి. డ్రైవర్ ఎంత స్పీడ్‌లో వెళ్తున్నాడో, పిల్లలతో ఎలా ప్రవర్తిస్తున్నాడో ఎప్పటికప్పుడు పిల్లలను అడిగి తెలుసుకోవాలి. ఆటో సమాచారాన్ని సంబంధిత పాఠశాలలకు తల్లిదండ్రులే అందించాలి. స్కూల్ యాజమాన్యాలు, సిబ్బంది కూడా వారి స్కూళ్లకు ఎక్కువ మంది పిల్లలను తీసుకువచ్చే ఆటోలను అనుమతించకూడదు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే స్కూళ్లకు చెడ్డపేరు వస్తుందని యాజమాన్యం కూడా గుర్తించాలి. ఆటో ప్రయాణాలపై బాధ్యతగా మెలగాలి.

సముద్ర తీర భద్రతపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-కాకినాడ

సముద్ర తీరంలో ప్రమాదాలు చోటు చేసుకోకుండా తీరభద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ సమావేశంలో పలు శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సముద్ర తీర భద్రతపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ సముద్ర తీర ప్రాంతాల్లో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నందున అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. వారం చివరి రోజు, పండుగల సందర్భాల్లో ఎక్కువ సంఖ్యలో ప్రజలు సముద్ర తీరానికి వస్తున్నారని, మత్స్యకారులు వేట సందర్భాల్లో ఎటువంటి మరణాలు సంభవించకుండా తీర భద్రత సిబ్బంది ఇతర శాఖల సిబ్బందిని సమన్వయం చేసుకొని షెడ్యూల్ ప్రకారం పెట్రోలింగ్ చేయాలన్నారు. సముద్ర స్నానాల సమయంలో ప్రజలు సముద్రం లోపలికి ఎక్కువగా వెళ్లకుండా భద్రతా సిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు. మత్స్యకారులు వేట సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాతావరణ మార్పులపై మత్స్యకార ప్రాంతాల్లో అధికారుల బృందం అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ఇండియన్ కోస్ట్ గార్డ్ సహాయక ఇంజనీర్ డి.ధనుంజయ్, జిల్లా మత్స్య శాఖ అధికారి కరుణాకర్, నేవీ లెఫ్ట్‌నెంట్ కమాండర్ ఆవేశ్, వాకలపూడి మెరైన్ సిఐ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

తీర ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ఇళ్లు కోల్పోయిన వారిని ఆదుకోవాలి

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

సముద్రపు అలల తాకిడికి గృహాలు కోల్పోతున్న మత్స్యకారులకు ఇంటి స్థలాలు కేటాయించి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు అన్నారు. శుక్రవారం తీర ప్రాంత గ్రామాల్లో కోతకు గురవుతున్న మత్స్యకార గహాలను బేబిరాణితో కలిసి ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పాడ, అమీనాబాద్, కోనపాపపేట తదితర గ్రామాల్లో సముద్రపు కోతకు అనేకమంది మత్స్యకార గహాలు సముద్ర గర్భంలో కలిసిపోయాయని రోజురోజుకీ సముద్రం ముందుకు వచ్చి తీర ప్రాంత గ్రామాల్లో మత్స్యకారులకు తీరని నష్టం కలుగుతున్నా ప్రభుత్వం నివారణ చర్యలు మాత్రం తీసుకోవడం లేదని తెలిపారు. వేట నిషేధ భృతిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తీరం వెంబడి జియో ట్యూబ్ లేదా కాంక్రీట్ గోడ ఏర్పాటు చేసి కోతను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నాయకులు గుర్రాల అప్పారెడ్డి, కె.నాగేశ్వరరావు, జి.వెంకట సుబ్బరెడ్డి, సిహెచ్.పద్మ, చీకట్ల సాంబశివ కుమార్, చిన్ని, అంగర వాసు, పలువురు మత్స్యకారులు ఉన్నారు.

ఒఎన్‌జిసి నష్టపరిహారం పంపిణీ వాయిదా

ప్రజాశక్తి -తాళ్లరేవు

ఒఎన్‌జిసి సంస్థ నుంచి మత్స్యకారులకు రావాల్సిన నష్టపరిహారం పంపిణీ జనవరి మూడో తేదీకి వాయిదా వేసినట్టు ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు తెలిపారు. ఈ సందర్భంగా కోరంగిలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నష్టపరిహారంలో భాగంగా రూ.148 కోట్ల 37 లక్షలను ఆయా లబ్దిదారుల ఖాతాలకు ఈ నెల 28వ తేదీన జమ చేయాల్సి ఉంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్టు తెలిపారు. నాగిడి నాగేశ్వరరావు, దండుప్రోలు సత్యం, పొన్నమండ రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు, పెశింగి ఈశ్వరరావు, కామాడి మాతరాజు, మల్లాడి వరదరాజు, లంకె నూకరాజు, గుత్తుల సాయి, ఎన్.వినోద్, టి.లక్ష్మణరావు, ఎం.గంగ సూర్యనారాయణ, భజన సత్తిబాబు, వైదాడి శ్రీను పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

అమిత్ షాను పదవి నుంచి తొలగించాలి

ప్రజాశక్తి-పెద్దాపురం

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను తక్షణం పదవి నుండి తొలగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సిరపరపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ విస్తత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం 30న జరిగే ధర్నాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమిత్ షా,చ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా 30న మండల కేంద్రాల వద్ద ధర్నాలు నిర్వహిస్తామన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు, మండల కన్వీనర్ డి.క్రాంతి కుమార్, డి.కృష్ణ, సత్యనారాయణ, వీర్రాజు, అప్పన్న, గడిగట్ల సత్తిబాబు, మరిడియ్య, రమేష్, రాంబాబు, నరసింహమూర్తి పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

విద్యార్థులకు చాక్లెట్లు, పెన్నుల పంపిణీ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

పండురులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ ఉప సర్పంచ్ వలవల వెంకటేశ్వరావు శుక్రవారం విద్యార్థులకు విదేశీ చాక్లెట్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఇటీవల విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన ఆయన విదేశాల్లో విద్యార్థుల క్రమశిక్షణ, తదితర అంశాలపై పాఠశాల పిల్లలకు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చే ఆస్తి ఏదైనా ఉందంటే విద్య మాత్రమేనని తెలిపారు.

31లోగా అభ్యంతరాలు తెలపాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎస్‌సి కుల సర్వేపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెలాఖరులోగా తమ అభ్యంతరాలు తెలియజేయవచ్చని ఎంపిడిఒ డి.శ్రీలలిత అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఇప్పటికే మండల పరిధిలో ఎస్‌సి కుల సర్వే పూర్తయి ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యాలయాలూ, సచివాలయాల వద్ద ఈ సర్వే రిపోర్ట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ రిపోర్టుపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చన్నారు. 6వ తేదీలోగా అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరిస్తారన్నారు. 10వ తేదీన తుది జాబితా ప్రకటిస్తారన్నారు.

కిశోర బాలికల సంరక్షణకు కృషి చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్, గండేపల్లి

కిశోర బాలికలు యుక్త వయసులో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, ఆత్మ రక్షణ, విద్య, ఆరోగ్య జీవనో పాధి కోసం ప్రభుత్వ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఐసిడిఎస్ పీడీ కె.ప్రవీణ సూచించారు. శుక్రవారం రమణయ్యపేట మండల కార్యాలయంలో పిడిపి వై.లక్ష్మి ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా కిశోరి బాలిక వికాసం కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మహిళా కార్యదర్శులు, విద్యాశాఖ, ఆశా కార్యకర్తలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రీసోర్సు పర్సన్లు డాక్టర్ కె.మాధవి, మల్లీశ్వరి, లలితాదేవి, లక్ష్మీ ప్రకాశ్, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసిఒ సిహెచ్.వెంకట్రావు, ఇఒపిఆర్‌డి ఎంఎస్ఆర్.ఆంజనేయులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సీరపు పద్మశ్రీ, ఎం.మోర్తమ్మ, సింహాచలం పాల్గొన్నారు.

గండేపల్లి బాలికల భవిష్యత్తును మెరుగు పరచడానికి ఒక అద్భుతమైన అవకాశం ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కిశోరి వికాస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు సిడిపిఒ పూర్ణిమ తెలిపారు. శుక్రవారం గండేపల్లి స్త్రీశక్తి భవనంలో మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుంచీ పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల హెచ్ఎంలు ఎఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, యానిమేటర్‌లకు సిడిపిఒ పూర్ణిమ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపిడిఒ నాతి బుజ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బాలికా తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగి అభివద్ధి పథంలో ముందడుగు వేయాలని నమ్మకం ఇవ్వడమే మనం సాధించగలిగే అసలైన విజయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొటెక్షన్ ఆఫీసర్ కె.శ్రీనివాస్ రావు, ఎపిఎం పి.సన్యాసిరావు, డెక్టర్ నరేన్, పులి ప్రసాద్ పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ సదస్సులో మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ ప్రవీణ

యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కోటనందూరు

జనవరి 5, 6 ,7 తేదీల్లో కాకినాడలో జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జి.సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం తుని, కోటనందూరులో యుటిఎఫ్ ప్రచార జాతా మల్లవరం, దొండవాక, డి.పోలవరం, అల్లిపూడి, పాతకొట్టం గ్రామాల్లో విస్తతంగా ప్రచారం నిర్వహించారు. స్వర్ణోత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.సురేష్ కుమార్, జి.నాగరాజు, దాడి గోవిందరావు, ఎస్‌కె.తాజుద్దీన్ బాబా, కె.వీరబాబు, ఎస్ఎఫ్ఐ నాయకులు రాము, లోవరాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సామర్లకోటలో నివాళులర్పిస్తున్న దవులూరి దొరబాబు

మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు పలువురు ఘనంగా నివాళు లర్పించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

సామర్లకోట మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశ ఆర్థిక వ్యవస్థకు తీరనిలోటని వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జి దవులూరి దొరబాబు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వైసిపి కార్యాలయంలో శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆవాల లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ఊబా జాన్ మోజెస్, నెక్కంటి సాయి ప్రసాద్, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, వైసిపి పట్టణ మండల అధ్యక్షులు పాగా సురేష్ కుమార్, తలారి దొరబాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు పాలిక కుసుమ చంటిబాబు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు కిర్లంపూడిలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ముద్రగడ పద్మనాభం, వైసిపి కో ఆర్డినేటర్ గిరిబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గుడాల వెంకటరత్నం, పెంటకోట నాగబాబు, పిర్ల నాగేశ్వరరావు, నరాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



విద్యుత్ ఛార్జీల పెంపుపై వైసిపి పోరుబాట

విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా శుక్రవారం వైసిపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ కూటమి ప్రభుత్వం హయాంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోనే పెంచిన విద్యుత్తు చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వైసిపి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. నగరంలోని వైసిపి కార్యాలయం నుంచి రామారావు పేటలో ఉన్న విద్యుత్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు మాట్లాడారు. గడచిన ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం ప్రజారంజక పాలన అందించిందన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచడం ప్రజలపై బారాలు వేయడమేనన్నారు. సిఎం చంద్రబాబు ఎన్నికల ముందు రేట్లు పెంచమని చెప్పి నిత్యావసరాలు, కరెంట్ చార్జీలు పెంచడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా ఛైర్మన్ రాగిరెడ్డి చంద్ర కళాదీప్తి పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ శాఖ ఎస్ఇ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

కాకినాడ రూరల్ కరెంటును పట్టుకుంటే షాక్ కొట్టినట్టు ప్రజలకు చంద్రబాబుక ఓటు వేస్తే షాక్ కొట్టిందని మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. కాకినాడ రూరల్ వైద్య నగర్‌లో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మతి దేశానికి తీరని లోటని సంతాపం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న కరెంట్ ఛార్జీల బాదుడుపై జిల్లాలో వైసిపి చేపట్టిన పోరుబాట కార్యక్రమానికి ప్రజలు హాజరయ్యి విజయవంతం చేశారన్నారు.

సామర్లకోట ప్రసన్నాంజనేయ నగర్‌లోని పార్టీ కార్యాలయం నుంచి విద్యుత్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వైసిపి పెద్దాపురం ఇన్‌ఛార్జి దొరబాబు ఆధ్వర్యంలో పార్టీ నేతలు కార్యకర్తలు నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. విద్యుత్ కార్యాలయం వద్ద బైఠాయించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు ఊబా జాన్ మోజెస్, నెక్కంటి సాయి ప్రసాద్, ఆవాల లక్ష్మీనారాయణ, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, పార్టీ పట్టణ అధ్యక్షులు పాగా సురేష్ కుమార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సేపేని రూప, పట్టణ మహిళా అధ్యక్షురాలు పాలికి కుసుమ చంటిబాబు, మండల పార్టీ అధ్యక్షులు తలారి దొరబాబు, కౌన్సిలర్లు నేతల హరిబాబు, సేపేని సురేష్, విడదాసరి రాజా, వైసిపి నాయకులు అత్తిలి సీతారామ స్వామి, చిట్టిమాని శ్రీనివాస్, నేతల శ్రీనివాస్, వారా సుధాకర్, కరణం భాను, గోకేడా రాజా, కచ్చా రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు విద్యుత్ బకాయిల పేరుతో దళితులను వేధిస్తే చూస్తూ ఊరుకోమని విద్యుత్ కార్యాలయాలను ముట్టడిస్తామని మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం హెచ్చరించారు. వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో కిర్లంపూడి నుండి ప్రత్తిపాడు విద్యుత్ కార్యాలయం వద్ద వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. విద్యుత్ శాఖ ఎఇకి ముద్రగడ పద్మనాభం, గిరిబాబు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బెహరా రాజేశ్వరి, ఎంపిపి గోళ్ల క్రాంతి సుధాకర్, బదిరెడ్డి గోవింద్, వాసిరెడ్డి జమీలు పాల్గొన్నారు.

కోటనందూరులో మాట్లాడుతున్న మాజీ మంత్రి రాజా

ప్రత్తిపాడుల ర్యాలీలో పాల్గొన్న ముద్రగడ పద్మనాభం

కాకినాడలో వినతిపత్రం అందిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షుడు కన్నబాబు

జగ్గంపేట వైసిపి నియోజకవర్గ కన్వీనర్ తోట నరసింహం ఆధ్వర్యంలో కోనేటి వద్ద నుంచి స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ శాఖ డిఇకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు తోట రామ్‌జీ, జగ్గంపేట మండలం వైసిపి అధ్యక్షులు రావుల గణేష్ రాజా, టౌన్ అధ్యక్షుడు కాపవరపు వరప్రసాద్, గండేపల్లి మండలం ఎంపీపీ చల్లగల్ల దొరబాబు, రామకుర్తి మూర్తి పాల్గొన్నారు.

కోటనందూరు మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యాన రామా టాకీస్ నుండి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతల లక్ష్మణ్, యనమల కృష్ణుడు, బోడపాటి సతీష్, చింతకాయల చినబాబు, జగటాల వీరబాబు, జగటాలకోట సత్తిబాబు, గరిసింగ్ దొరబాబు పాల్గొన్నారు

పిఠాపురం వైసిపి ఇన్చార్జ్ వంగా గీతా ఆధ్వర్యంలో పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయం నుండి రాపర్తి రోడ్డులోని విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ర్యాలీ, నిరసన చేపట్టారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. జెడ్‌పి వైస్ చైర్మన్ బి.అనుబాబు, జెడ్‌పిటిసి లోవరాజు, వర్ధినిడి సుజాత, నాగమల్లీశ్వరి, జి.బాబీ, బి.సాయి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో జైలు

ప్రజాశక్తి - ఆలమూరు

మద్యం తాగి వాహనం నడిపిన కేసులో ఓ వ్యక్తికి స్థానిక కోర్టులో 6 నెలల 15 రోజులు జైలుశిక్ష విధిస్తూ జడ్జి శుక్రవారం తీర్పు నిచ్చారు. ఎస్‌ఐ ఎం.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చెముడులంకకు చెందిన ఒక వ్యక్తి మద్యం తాగి ద్విచక్ర వాహనం నడుపుతుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితుడికి బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించి, మితిమీరి మద్యం తాగానని తేలడంతో కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచామన్నారు. కేసును విచారించిన స్థానిక జూనియర్ సివిల్ కోర్ట్ మేజిస్ట్రేట్ ఎ.ప్రవీణ్ కుమార్ నిందితుడికి 6 నెలల 15రోజులు జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్‌ఐ అశోక్ తెలిపారు.

సారా, మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎక్సైజ్ శాఖ శుక్రవారం నిర్వహించిన దాడుల్లో 10 లీటర్ల సారాను, ఒక బైకును స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సిఐ అర్జున్ రావు తెలిపారు. కాట్రావులపల్లిలో నిర్వహించిన దాడుల్లో 6 లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

గొల్లప్రోలు గ్రామానికి చెందిన కొమిరెడ్డి వాసు అదృశ్యంపై శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 21న కొమిరెడ్డి రమణ పెద్ద కుమారుడైన వాసు ఉల్లిపాయల వ్యాపార నిమిత్తం ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. అప్పటినుంచి గాలించగా ఎక్కడా ఆచూకీ లభించలేదు. దీంతో రమణ గొల్లప్రోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ ఎన్.రామకృష్ణ కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కొట్లాటపై కేసు నమోదు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని కొడవలి గ్రామ శివారున రెండు గ్రూపులు ఘర్షణకు దిగాయియ. గ్రామానికి చెందిన తాడిపతి అప్పారావు అదే గ్రామానికి చెందిన ఎరికిరెడ్డి శ్రీను గ్రూపులు ఘర్షణ పడి కొట్లాడుకున్నారు. ఈ కొట్లాటపై ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ ఎన్.రామకష్ణ తెలిపారు

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని దుర్గాడ గ్రామ శివారులో పేకాట శిబిరంపై దాడి చేసినట్టు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి రూ.1,460ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 10 మందికి జరిమానా

ప్రజాశక్తి - జగ్గంపేట

మద్యం తాగి వాహనాలు నడిపిన పదిమందికి జరిమానా విధించినట్లు స్థానిక సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జగ్గంపేట సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. దీనిలో భాగంగానే మద్యం తాగి వాహనం నడుపుతున్న 10 మందిని అదుపులోకి తీసుకుని వారిని కోర్టులో హాజరపరచగా జడ్జి ఒక్కొక్కరికీ రూ 10,000 చొప్పున జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల మరణ సంఖ్య తగ్గించే భాగంగా వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన సూచించారు.

37 మందిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి - జగ్గంపేట

రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడి పందేలు, గుండాటలు, జూద క్రీడల్లో పాల్గొన్న పాత కేసుల్లో ఉన్న వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిర్లంపూడి 12 మంది, జగ్గంపేటలో 13 మంది, గండేపల్లిలో 12 మందిని ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. కిర్లంపూడి, జగ్గంపేట, గండేపల్లి ఎస్‌ఐలు జి.సతీష్, టి.రఘునాథరావు, శివ నాగబాబు ఉన్నారు.

పరిస్థితి విషమించి యువకుడు మృతి

ప్రజాశక్తి - సీతానగరం

అప్పుల బాధ తాళలేక ఈ నెల 1న ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడు. ఉండేశ్వరపురం గ్రామానికి చెందిన తలారి ప్రభాకర్ అవివాహితుడు. అవసరాల నిమిత్తం దొరికన చోటల్లా అప్పులు చేశాడు. వాటిని తీర్చేదారి లేక ఈ నెల 1న ఇంట్లోని తన గదిలో లుంగీతో ఉరి వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే అతన్ని స్థానికు అసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం మరణించాడు. ప్రభాకర్ తమ్ముడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీతానగరం ఎస్‌ఐ రామ్‌కుమార్ తెలిపారు.

పేకాడుతున్న ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం ఎస్‌ఐ రాంకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు రఘుదేవపురంలో పేకాట శిబిరంపై దాడి చేశారు. పేకాడుతున్న ఐదుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.550 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ వాసంశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాదగయ హుండీల ఆదాయం లెక్కింపు

పిఠాపురం : పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం (పాదగయ) హుండీలను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆభరణముల తనిఖీ అధికారి, సహాయ కమిషనర్ వి.పళ్లంరాజు, తనిఖీదారు వి.పణి కుమార్, పోలీస్, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో శుక్రవారం లెక్కించారు. 72 రోజులకు మొత్తం రూ.24,45,110 ఆదాయం వచ్చిందన్నారు.

యానాం వార్తలు

చెల్లి రామ్‌కు స్వామినేని, త్రిపురనేని అవార్డు

ప్రజాశక్తి - యానాం

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరానికి చెందిన పల్లిపు తాతయ్య మెమోరియల్ అసోసియేషన్ ప్రకటించిన స్వామినేని - త్రిపురనేని ఇంటిగ్రల్ హ్యూమనిస్ట్ అవార్డుకు యానాంకు చెందిన ప్రముఖ కవి చెల్లి రామ్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆ సంస్థ నుంచి సమాచారం అందినట్లు రామ్ తెలిపారు. 2025 జనవరి 5న ఐ.పోలవరంలో హైస్కూల్లో జరిగే సభలో రామ్‌కు అవార్డును ప్రదానం చేయనున్నారు. అవార్డు గ్రహీత చెల్లిరామ్ 2008లో కొయిటా అమ్మకు కన్నీటి ఉత్తరం అనే కవిత సంపుటిని వెలువరించారు. అవార్డుకు ఎంపికైన సందర్భంగా రామ్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

యానాంలో సినీ ఆర్టిస్టుల సందడి

ప్రజాశక్తి - యానాం

పలు సినిమాల్లో నటించిన సినీ ఆర్టిస్టులు శుక్రవారం యానాం బైపాస్‌లో సందడి చేశారు. నూతనంగా ప్రారంభమైన స్పై బార్, రెసిడెన్సీ రూఫ్‌టాప్ బార్ ప్రారంభోత్సవానికి తాగుబోతు రమేష్, నోయల్, డైరెక్టర్ శరణ్, శరణ్య ప్రదీప్, నందిని రాయ్ వచ్చారు. వారిని చూసేందుకు యువత ఎగబడ్డారు. వారితో ఫోటోలు, సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, పరిపాలనాధికారి మునిస్వామి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యాపార ప్రారంభోత్సవంలో పాల్గొన్న సినీ ఆర్టిస్టులు

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - యానాం

స్థానిక మెట్టకూరు గణపతి నగర్‌లో పిడబ్ల్యుడి ద్వారా నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నాణ్యమైన మెటీరియల్ ఉపయోగించాలని అధికారులకు సూచించారు. అదే గ్రామంలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండడంతో పూడికలు తీయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడబ్ల్యుడి ఎఇ కాళ్ల నాగరాజు, జెఇ జ్యోతి రాజు, నక్కల సుబ్బన్న, కాకి నాగేశ్వరరావు, పంపన దుర్గారావు, గణేష్, యేసు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు పెన్నులు, పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - జగ్గంపేట

మండల కేంద్రమైన జగ్గంపేటలో భవిత వికలాంగుల ప్రత్యేక అవసరాల పాఠశాలలో ఉన్న విద్యార్థులకు శుక్రవారం పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. జగ్గంపేటకు చెందిన అన్నం పరబ్రహ్మ స్వరూపం టీము యువకుడు గుణ్ణం తేజ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు వీటిని పంపిణీ చేసినట్టు తెలిపారు. తన పుట్టినరోజు ప్రత్యేక అవసరాల విద్యార్థుల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తిగుళ్ల దుర్గా ప్రసాద్, వాకాడ కిషోర్, కర్రి మణీంద్ర, ముకుంద స్వామి, పేకేటి నారాయణ, రేకమండి ప్రసాద్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ పిఠాపురం మండల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పిఠాపురం

ఎస్ఎఫ్ఐ సమావేశం జిల్లా ఉపాధ్యక్షుడు జి.శ్రీకాంత్ అధ్యక్షతన స్థానిక ఆర్ఆర్‌బిహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు హాజరయ్యారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు, నాయకులు మణికంఠ మాట్లాడారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నికున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా జి.చిన్ని, కె.సిద్ధు, ఉపాధ్యక్షునిగా ప్రేమ్ కుమార్, వివివి.రమణ, మహేష్, నూకేష్, మణికంఠ, తులసి, సహాయ కార్యదర్శిలుగా లోవరాజు, శశి, సుభాష్, దుర్గాజీ, నాగమణి, నేహాశ్రీ, కమిటీ సభ్యులుగా కమల, సింధూజ, మహేశ్వరి, భరత్, వినయ్, తేజ ఎన్నికయ్యారు.

ఇవిఎంలకు పటిష్ట భద్రత : కలెక్టర్

ప్రజాశక్తి-కాకినాడ

ఇవిఎం, వివిపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఇవిఎం గోదామును జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ రెవెన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఇవిఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఇవిఎం, వివి పాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలా ఇవిఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గోదామును పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, జిల్లా అగ్నిమాపక అధికారి పివిఎస్.రాజేష్, కాకినాడ ఆర్‌డిఒ ఎస్.మల్లి బాబు, అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి ఎం.జగన్నాథం, రాజకీయ పార్టీల ప్రతినిధులు జి.సాయిబాబా (టిడిపి), ఎస్.అప్పారావు(బిఎస్‌పి), బి.జయప్రకాష్ (కాంగ్రెస్) ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.62,300 కోట్ల మిగులు బడ్జెట్ ఆమోదం

ప్రజాశక్తి -పెద్దాపురం

పెద్దాపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి పెంకే సత్యవతి అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ సమావేశపు హాల్లో నిర్వహించారు. ఈ సమావేశం ప్రారంభమైన వెంటనే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి సత్యవతి, ఎంపిడిఒ శ్రీలలిత, ఎంఇఒ ప్రభాకర్ శర్మ మాట్లాడారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా, ప్రజా ప్రతినిధిగా దేశ అభివద్ధికి చేసిన సేవలు, ఆర్థిక సంస్కరణలు వివరించారు. ఆయన మతికి సంతాపం తెలిపారు. అనంతరం జరిగిన బడ్జెట్ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆదాయం రూ 83.0575 కోట్లుగా, మొత్తం వ్యయం రూ.83.0513 కోట్లుగా ప్రతిపాదించారు. రూ.62,300 కోట్ల మిగులుతో సమర్పించిన బడ్జెట్‌ను సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ కార్యాలయ ఎఒ ఎం.సూర్యనారాయణ మూర్తి, ఇఒపిఆర్‌డి బిబి.రమణ, పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

రెవెన్యూ సభలను సద్వినియోగం చేసుకోండి

జిల్లాలో పలుచోట్ల శుక్రవారం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

పెద్దాపురం ప్రతి గ్రామంలో భూ సంబంధమైన రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహశీల్దారు కె.కాంతారావు అన్నారు. శుక్రవారం పెద్దాపురం మండలం ఆర్‌బి.కొత్తూరు, ఆర్‌బి.పట్టణంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ఆయన ప్రసంగించారు. ఈ సదస్సుల్లో ప్రజల నుంచి అందిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరిస్తారన్నారు. ఈ సదస్సులో మన్యం ప్రసన్నకుమార్ మన్యం ప్రసన్నకుమార్, నల్లల శ్రీనివాస్, కల్తూరు శ్రీను, సాహితీ, కృష్ణ, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట వేట్లపాలెంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దారు కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. మాజీ ఎంపిపి కొండపల్లి కృష్ణమూర్తి, రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు యడ్ల శ్రీనివాస్, సర్వేయర్ సీతారామాచార్యులు పాల్గొన్నారు.

తాళ్లరేవు ఉప్పంగలలో సర్పంచ్ శాఖ శంకరుడు అధ్యక్షతన జరిగిన రెవెన్యూ సదస్సులో తహశీల్దారు పి.త్రినాథరావు మాట్లాడారు. మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 239 అర్జీలు రాగా వాటిలో 50 శాతం సమస్యలను పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్ వేగేశ్న భాస్కరరాజు, పైడికొండల లోవరాజు, విఆర్ఒ గుత్తుల శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది నాగార్జున, సర్వేయర్లు నిమ్మకాయల గోపి, జక్కల భాస్కర్, నూకల స్వామి, ఉదయభాను, ప్రసాద్, కీర్తి, దేవాదాయశాఖ అధికారి కె.ప్రసాద్ పాల్గొన్నారు.

తాళ్లరేవు సదస్సులో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పేదరిక నిర్మూలనకే ఉపాధి హామీ చట్టం

ప్రజాశక్తి-కాజులూరు

పేదరిక నిర్మూలన ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని ప్రవేశపెట్టిందని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మాత భారతి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా పేదల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని గత ప్రభుత్వం ఉపాది హామీ పథకం ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. జెడ్‌పిటిసి వెంకట సుబ్బారావు, ఎంపిడిఒ జె.రాంబాబు, తహశీల్దారు శివకుమార్, ఎఒ అశోక్, ఆర్ అండ్ బి జెఇ లక్ష్మీ ప్రసన్న, వైద్యాధికారులు సౌజన్య శ్రేయ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెంకటరమణ, విజయ పాల్గొన్నారు.

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం

O.S.No.9/2024

Between:-
Gedala Trimurthulu ..**Plaintiff**
And
Vanga Muni Kumari and Others
...**Deffendants**

1. Vanga Muni Kumari wife of Raja Sekhar, Hindu, aged 32 years, resident of D.No.23-15-11, Flat No. B-1, Sri Vijaya Srinivasa Apartments, Subash Nagar, Rajamahendravaram, E.G. District. RJCJC.
2. Vanga Raja Sekhar son of Venkata Trinadh, Hindu, aged 36 years, resident of Door No. 23-15-11, Flat No. B-1, Sri Vijaya Srinivasa Apartments, Subash Nagar, Rajamahendravaram, East Godavari District. RJCJC

...**1,2 Deffendants**

పై నంబరు దావాలో 1,2,ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. **22-01-2025** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. తేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **కె.భరణికుమార్**
27-12-2024 అడ్వకేట్, రాజమండ్రి

పాలిటెక్నిక్ క్రీడా పోటీల్లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గండేపల్లి

ఇటీవల కాకినాడ, బొమ్మూరు పాలిటెక్నిక్ కళాశాలల్లో నిర్వహించిన ఇంటర్ పాలిటెక్నిక్ కళాశాల క్రీడా పోటీల్లో ఆదిత్య పాలిటెక్నిక్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించినట్టు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను, వారికి శిక్షణ ఇచ్చిన పీడీ మురళీ మోహన్, కె.శేఖర్ రెడ్డిని ఆయన అభినందించారు. ఈ సమావేశంలో ఆదిత్య కళాశాలల ప్రిన్సిపల్ ఎస్‌టివిఎస్.కుమార్, డీన్ ఎవి.మాధవరావు, అసోసియేట్ డీన్ పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ గండేపల్లి సత్తిబాబు తండ్రి.గండేపల్లి భూషణం గార్కి గండేపల్లి గ్రామంలో గల డాక్యుమెంట్ నెం.9111/2023 శెటిల్‌మెంటు దస్తావేజు పొందియున్నారు. సదరు ఆస్థిని వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేటు లిమిటెడ్, రాజమహేంద్రవరం బ్రాంచ్ నందు ఋణం తీసుకొనుచున్నారు. సదరు ఆస్తికి సంబందించిన డాక్యుమెంట్ ఒరిజినల్ రిజిష్టర్ దాస్తావేజు నెం.5110/2014. ఈ డాక్యుమెంట్ జిరాక్సు నిమిత్తం గండేపల్లి ఇంటిదగ్గర నుండి రాజమహేంద్రవరం వచ్చే దారిలో పడిపోవడం జరిగింది. వెరిటాస్ ఫైనాన్స్ ప్రైవేటు లిమిటెడ్, రాజమహేంద్రవరం బ్రాంచ్ నుండి నా క్లయింట్ ఋణాన్ని వినియోగించు కుంటున్నారు. ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ పోయిన దృష్ట్యా ప్రత్యామ్నాయంగా శెటిల్‌మెంటు దస్తావేజు 9111/2023 ఒరిజనల్ డాక్యుమెంటు సదరు బ్రాంచ్‌కు అవసరమైన అన్ని డాక్యుమెంట్స్‌తోపాటు డిపాజిట్ చేస్తున్నారు. కావున ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు ఒరిజినల్ డాక్యుమెంట్స్ కనుగొన్న లేదా పైన తెలిపిన నా క్లయింట్ చిరునామాకు వాపసు చేయగలరు. ఇంకనూ తెలియజేయునది ఏమనగా ఈ డాక్యుమెంట్స్ దొరికిన వారు వాటిని వినియోగించిన ఎడల చట్ట విరుద్ధముగా మరియు వారిపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడును. కావున ఈ ప్రకటన జారీ చేయడమైనది.

ఎస్. తాతారెడ్డి
అడ్వకేట్/నోటరి
రామచంద్రాపురం, రామచంద్రాపురం
27-12-24 సెల్ 98866960337

సముద్ర తాబేళ్ల పరిరక్షణకు పని చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లాలోని చిత్తడి నేలల, సముద్ర తాబేళ్ల పరిరక్షణకు అటవీ, మత్స్య, మెరైన్ పోలీస్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అటవీ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. చిత్తడి నేలలు పరిరక్షణ, నిర్వహణ నియమం-2017 ప్రకారం కాకినాడలో చిత్తడి నేలలను నోటిఫై చేయాలన్నారు. సముద్ర తీర ప్రాంతాలకు అనుకుని ఎక్కువ రోజులు పాటు నిల్వవ ఉంచుకుని ఈ చిత్తడి నేలలలో అరుదైన మొక్కలకు, పక్షులకు, జంతువులకు, చేపలు గుడ్లు పెట్టడానికి చాల అనుకూలంగా ఉంటాయని ఆయన తెలిపారు.ఆలివ్ రిడ్లీ తాబేళ్లు ఎంతో వైవిధ్యంతో కూడుకున్నవని, వీటి మరణాలు నిరోధించేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. సముద్ర తాబేలు గుడ్లు పెట్టడానికి ఏటా డిసెంబర్ నుంచి మే నెల వరకూ సముద్ర తీరానికి వస్తూ ఉంటాయన్నారు. సముద్ర తాబేళ్ళ మరణాలను నివారించేందుకు డిసెంబర్ నెల నుంచి మే నెల వరకు సముద్ర తాబేలు గూడు కట్టే ప్రదేశాలు చుట్టూ ఐదు కిలోమీటర్ల వ్యాసార్థంలో మెకనైజ్డ్ ట్రాలర్ల ద్వారా చేపల వేటాడకుండా అటవీ, మెరైన్, కోస్ట్ గార్డ్, మత్స్యశాఖల విభాగాలు సముద్రంలో నిరంతరం ఉమ్మడి పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జరిగింది. జిల్లా అటవీ అధికారి డి.రవీంద్రనాథ్ రెడ్డి, జిల్లా జిల్లా మత్స్య శాఖ అధికారి కరుణాకర్ పాల్గొన్నారు.

NAME CHANGE

By this deed I the under signed VELLANKI RAMESH (Correct Surname & Name in my Aadhar Card No. 7788 8899 0211) previously called VELLAMKI RAMESH, resident of Door No. 6-06, Rama Krishna Bhaktha Mandiram, NALLAJERLA, Nallajerla Mandalam, East Godavari dt, A.P. India, solemnly declare-
1. That for and on behalf of myself and my parents and remitter issue wholly renounce/relinquish and abandon the use of my former Sur name of VELLAMKI RAMESH, (in My Passport bearing No. G0822034) and in place of I do hereby assume from this date the name/surname of VELLANKI RAMESH, and so that I and my parents and remitter issue may here after be called, known and distinguished not by former name/surname, but assumed name/surname VELLANKI RAMESH, S/o Venkateswara Rao, mother name-Vijaya Bharathi Vellanki
Spouse name-Sireesha Vellanki

In the Court of The Principal Junior Civil Judge at Kakinada

O.S. No.489/2020

Beetween :-
Canara Bank (Previously Sindicate Bank) Represented by its Senior Branch Manager, Vakalapudi Branch, Kakinada
...**Plaintiff**
and
Ponduru Sridevi and others
...**Defendants**

To
D1) Ponduru Sridevi W/o. Trinadha Rao, R/o.D.No.1-357, Rayudupalem, Kakinada. Kakinada Dist.
D2) Katikidala Kishore kumar, S/o. Vishnu, R/o. D.No.70-2b-4, Market Street, Ramanayyapeta, Kakinada-5, Kakinada Dist.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాద్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.10-01-2025** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥**10:30**ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

V.Venkata Ramana Murthy
Advocate, Kakinada
Cell : 9866033899

ఘనంగా 'మైక్రో ఫీస్టా 2024'

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఈవెంట్ 'మైక్రో ఫీస్టా 2024'ను ఘనంగా నిర్వహించినట్టు కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. సూక్ష్మజీవ శాస్త్ర వ్యవస్థాపకులు, వ్యాధులకు కారణమైన సూక్ష్మక్రిములను కనుగొని రోగ నివారణకు బాటలు వేసిన ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్ 203వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. లూయీ పాశ్చర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ లూయీ పాశ్చర్ జీవశాస్త్ర రంగంలో చేసిన సేవను కొనియాడారు. కళాశాలలో మైక్రో బయాలజీ కోర్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నన్నయ యూనివర్సిటీ డీన్, ఎ.మట్టారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మైక్రో బయాలజీ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి మూర్తి, మైక్రో బయాలజీ విభాగాధిపతి వి.అనిల్, డాక్టర్ బి.శ్రీను, డాక్టర్ కె.నరసింహమూర్తి, మాధవి రత్నప్రియ, సుభాషిణి, ఆలీ పాల్గొన్నారు.

పెద్దాపురంలో మెప్మా బజారు ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మున్సిపల్ సెంటర్‌లో శుక్రవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఏర్పాటు చేసిన మెప్మా బజారును మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపుల్లో సభ్యులుగా ఉన్న మహిళలు అన్ని రంగాల్లోనూ ఆర్థిక అభివద్ధి సాధించే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాల ద్వారా ప్రోత్సాహకాలు అందిస్తున్నారన్నారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని వివిధ వృత్తులు, వ్యాపారాల ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చన్నారు. తాము తయారుచేసిన వస్తువుల అమ్మకాలకు సంబంధించి ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం భ్రమరాంబ పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

ప్రజాశక్తి-పిఠాపురం

108 అంబులెన్స్‌లో శుక్రవారం ఒక మహిళ మగ బిడ్డకు జన్మనిచ్చింది. గొల్లప్రోలు జగనన్న కాలనీకి చెందిన బి.గంగా భవానికి పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం అందజేశారు. అక్కడుకు చేరుకున్న 108 సిబ్బంది పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుంటే మార్గం మధ్యలో నొప్పులు మరింత ఎక్కువ కావడంతో అంబులెన్స్‌లోనే ప్రసవం చేశామని, తల్లీ బిడ్డ క్షేమంగానే ఉన్నరని మెరుగైన మెడికల్ టెక్నీషియన్ పి.వరప్రసాద్, పైలట్ రాజబాబు తెలిపారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రామచంద్రపురం

E.P 73/19 IN 0.S. 198/2004

Between:
MS Kanakatala Venkata Lakshmi ...**Petitioner/DHR**
And
ShekJafar ali and Another ...**Respondanted/JDR**
JDR-1: Shek Jofar ali,s/o ali, muslim, Male, 40years, D.No:5-11-5, propretar of Limra Enterprises, Burugunta Tank, Mandapeta town & Mandal, Dr. B.R.A.Konaseema District, Alamuru PJC
JDR-2: Limra Enterprises, Rep. By its propreitar shek Jafar ali, s/o ali, Muslim, Male, 40 yours, D.No: 5-11-5, Burugunta tank, Mandapeta town,Mandal, Dr.B.R.A. Konascema District, Alamur PJCJ.

ప్రకటన

మీకు పై నెంబర్ కేసులో పిటిషనర్ / డి.హెచ్.ఆర్ తరుపున కోర్టు వారి ఆర్డరుపై ఆర్డరు 21, రూల్-64, రూల్-66, ఎన్ని సార్లు మీకు నోటీసులు పంపినను మీరు బుద్ధి పూర్వకంగా తీసు కొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు ఆర్డరు వేశారు. మీరు **ది.07-01-2025** తేదీన కోర్టువారి ఎదుట ఉదయం **10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గానీ హాజరు కావలెను. లేని యడల శ్రీ కోర్టు వారు పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
Surampudi Gangadharam
Advocate,Ramachandrapuram
Cell No.8977474986

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

A.S No:6/2020

Between:-
1) ప్రిన్సిపల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ముమ్మిడివరం & అదర్స్ **...అప్పీలెంట్స్**
Vs
1) భూసారపు గురవయ్య
2) ఉంగరాల చిన్న S/o not known, యానం, pin: 533464 **...రెస్పాండెంట్స్**

ఈ పై నెంబరు అప్పీలు నందు 2వ రెస్పాండెంట్ అయిన ఉంగరాల చిన్న గారికి ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసి యున్నను అమలు జరిగి ఉండలేదు. ఈ కారణంగా పై కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. సదరు అప్పీలు వాయిదా **ది.31-12-2024**వ తేదీన అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం **10.30** ని॥లు మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది 31-12-2024
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వనము చంద్రశేఖర్ రావు
సహాయ ప్రభుత్వ న్యాయవాది
అమలాపురం అమలాపురం
27-12-2024 సెల్ 9912255333

పురపాలక సంఘ కార్యాలయం, కొవ్వూరు

ఆర్.ఓ.సి. నెం. 10(7)/2024/ఇ1 **తేది. 27-12-2024**

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు

కొవ్వూరు పురపాలక సంఘ సాధారణ నిధులు మరియు 15వ ఆర్థిక సంఘ నిధులతో మొత్తము రూ. 57.41 లక్షల విలువ గల (8) పనులకు చేయుటకు టెండర్లను ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు	:	తేది.27-12-2024 మధ్యాహ్నం గం॥ 1.00 నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు	:	తేది.10-01-2025 న సాయంత్రం గం॥ 4.00లకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు	:	తేది.10-01-2025 న సాయంత్రం గం॥ 4.30 వరకు
4) టెండర్లు తెరచుట	:	తేది.10-01-2025 న సాయంత్రం గం॥ 5.00 నుండి

సం/- **టి.నాగేంద్రకుమార్**
కమిషనర్
కొవ్వూరు పురపాలక సంఘము

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RASECC, రాజమండ్రి (05254)

ముందస్తు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 (5) & (6) నిబంధనల ప్రకారము జారీచేయబడినది)

దిగువ వారికి నోటీసు జారీ చేసిన తేది : **17.12.2024**

1వ దరఖాస్తుదారు: శ్రీమతి దాపర్తి అనూష, భర్త : లక్ష్మి నరసింహరావు, డి.నెం.1-120, సాయిబాబా గుడి దగ్గర, గౌరీపట్నం గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా మొబైల్ : 9908739990, 0883-2434219. **మరొక చిరునామా :** కేరాఫ్ ఎం.ఆర్.గ్రానైట్స్, కొండగూడెం గ్రామం, కనకదుర్గమ్మ గుడి దగ్గర, గౌరీపట్నం, పశ్చిమ గోదావరి జిల్లా -534313, మొబైల్ : 9908739990, 9951929999. **2వ దరఖాస్తుదారు : శ్రీ దాపర్తి లక్ష్మి నరసింహరావు, తండ్రి : డి.అచ్యుతరావు,** డి.నెం.1-120, సాయిబాబా గుడి దగ్గర, గౌరీపట్నం గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా. మొబైల్ : 9908739990, 0883-2434219. **మరొక చిరునామా :** కేరాఫ్ ఎం.ఆర్.గ్రానైట్స్, కొండగూడెం గ్రామం, కనకదుర్గమ్మ గుడి దగ్గర, గౌరీపట్నం, పశ్చిమ గోదావరి జిల్లా - 534313, మొబైల్ : 9908739990, 9951929999 **(LAP LOAN A/c No. 37040624950)**

సర్ఫేసి చట్ట 2002 ప్రకారం, భద్రతా ఆసక్తి (అమలు) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(6) r/w 9(1) కింద నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్ లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రాజమండ్రి మెయిన్ బ్రాంచ్, తూర్పు గోదావరి జిల్లా** యొక్క అధీకృత అధికారి **తేది.03.10.2024** న డిమాండ్ నోటీసును జారీచేసినారు. **(LAP LOAN A/c No. 37040624950) కు చెంది తేది.02-10-2024 నాటికి రూ.25,15,123.00 (అక్షరాల ఇరవై ఐదు లక్షల పదిహేను వేల నూట ఇరవై మూడు రూపాయలు మాత్రమే) + తేది.03-10-2023** నుండి పైన తెలిపిన సొమ్ముమీద కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు అయిన ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొ॥నవి (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉంటే ఖాతాకు మినహాయించబడును) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించ వలసినదిగా కోరడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్ లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **స్వాధీనం** చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.08.12.2024**న **ప్రజాశక్తి** మరియు **ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలలో కూడా** రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.17.12.2024** న డిమాండ్ చేసిన నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును వర్తించు వడ్డీతో సహా ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

బ్యాంకుకు తనకా ఉంచబడిన స్థిరాస్తి వివరములు

రిజిష్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.815/2012, తేది.09-02-2012 నాటి శ్రీ దాపర్తి లక్ష్మినరసింహరావు, తండ్రి : శ్రీ డి.అచ్యుతరావు గారి పేరున గల ఆస్థి-డాక్యుమెంట్ ప్రకారం గల షెడ్యూలు :

షెడ్యూలు-ఎ : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిష్ట్రీ, రాజమండ్రి అర్బన్ మండలం, రాజమండ్రి గ్రంధి ప్రకాష్ నగర్, రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, ఆర్.యస్.నెం.291 మరియు 292 లలోని ఎ.35.79 సెంట్లు పూర్తి విస్తీర్ణంలో తూర్పు వైపున ఎ.12.00 సెంట్లు భూమి లే అవుట్‌లుగా మార్చిన ప్లాట్లులోని ప్లాటు నెం.77, డి.నెం.86-2-21 గా గల 450 చ.గ.లు లేదా 376.470 చ.మీ.లు విస్తీర్ణంలోని కె.వి.యన్.ఆర్.ప్లాజా నందు 23.44 చ.గ.లు మున్సిపల్ కార్పోరేషన్ వారి రోడ్డు విస్తరణ కొరకు విడిచి పెట్టగా మిగిలిన 426.55 చ.గ.లు విస్తీర్ణం గల స్థలమునకు **హద్దులు : తూర్పు** : 30 అ.లు వెడల్పు లే అవుట్ రోడ్డు---45-00 అ.లు, **దక్షిణం** : ప్లాటు నెం.80 లోని స్థలము--85-30 అ.లు, **పడమర** : ప్లాటు నెం.76 లోని స్థలము---45-00 అ.లు, **ఉత్తరం** : ప్లాటు నెం.72 లోని స్థలము ---85-30 అ.లు.

పై హద్దుల మధ్య గల 426.55 చ.గ.లు విస్తీర&ంలోని అవిభాజ్యపు మరియు అనిర్ధష్టపు ఉమ్మడి హక్కుతో అనగా 63.98 చ.గ.లు లేదా 53.49 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలము అన్ని యీజిమెంటరీ హక్కులు, నీటి వనరులు మొదలగు వాటితో సహా.

షెడ్యూలు -బి : కె.వి.యన్.ఆర్.ప్లాజా (స్టిల్ట్ + జి+3 పై అంతస్థులు) నందు మొదటి అంతస్థులోని 1730 చ.అ.లు ప్లింత్ ఏరియా (బాల్కానీలు, కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్) తో ఫ్లాటు నెం.ఎఫ్-2 నకు **హద్దులు : తూర్పు** : కామన్ కారిడార్ & మెట్లు & లిఫ్టు, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

తేది : 17.12.2024 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : రాజమహేంద్రవరం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**